# స్వచ్ఛతాన్

స్వచ్ఛతాన్ 1.0 అంటే ఏమిటి?

భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్యలైన పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రతల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం తలపెట్టిన జన సమూహ కార్యాచరణ ప్రయత్నమే స్వచ్ఛత  హాకతాన్.

ఇందుకు గాను కేంద్ర త్రాగునీరు మరియు పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ఈ బృహత్తర కార్యక్రమంలో బడిపిల్లలు, కాలేజి పిల్లలు, వృత్తి నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు, నిష్ణాతులు, సంస్థలు స్టార్ట్అప్స్ (ప్రారంభ సంస్థలు) మరియు ఇతరుల నుండి సృజనాత్మక, వినూత్న ఉత్తేజకర సూచనలు, పరిష్కారాలను ఈ కింది అంశాలపై ఆహ్వానిస్తున్నది.

ఎ. మరుగుదొడ్ల సక్రమ వాడకంపై నియంత్రణ

బి. ప్రజల ప్రవర్తనలో మార్పుకై ఆలోచన రేకెత్తించే చర్యలు

సి. వివిధ రకాల సంక్లిష్ట భౌగోళిక ప్రాంతాలకు అనువైన మరుగుదొడ్డి నిర్మాణ సాంకేతికాంశాలు.

డి. పాఠశాలల మరుగుదొడ్ల వాడకం మరియు నిర్వహణకై ఆచరణాంశాలు

ఇ. బుతుక్రమ విసర్జనల సురక్షిత పారవేతకై సాంకేతిక పరిష్కారాలు.

ఎఫ్. మానవ మల వ్యర్థాల సత్వర  కుళ్లివేతకై పరిష్కారాలు

**అర్హతా ప్రమాణాలు :**

- హాకతాన్‌కి అందరూ అర్హులే (అంతర్జాతీయ ఎంట్రీలతో సహా)
- వ్యక్తులు, వ్యక్తుల సమూహాలు,  సంస్థలు / ప్రారంభ సంస్థలతో సహా అందరూ ఎంట్రీలు పంపవచ్చు. ప్రతి టీమ్‌లో పదిమందికి మించకుండా సభ్యులు ఉండవచ్చు.
- అన్ని వయస్సుల వారు కూడా పాల్గొనవచ్చు.

**కార్యక్రమ నిర్మాణం / నిర్వహణ విధానం :**

**రౌండ్ (1) :** ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా మై గవర్నమెంట్ పోర్టల్‌లో వారు ఎంచుకొన్న అంశంపై తమ తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలి.  వారి వారి ఎంట్రీలను తాము ఎంచుకున్న అంశం యొక్క అయికాన్‌ని నొక్కి ప్రవేశపెట్టాలి. నిర్దేశించిన ఫైల్ పరిమాణానికి మించకుండా తమ ఎంట్రీలు ప్రవేశపెట్టడంలో తగు జాగ్రత్త వహించాలి. ఇట్టి ఎంట్రీలను సంబంధిత రంగాల నిష్ణాతులు సమీక్షిస్తారు. ఎంట్రీలను నమోదు చేయడానికి అఖరి తేదీ 25వ ఆగష్టు, 2017 గా నిర్ణయించడమైనది.

**రౌండ్ (2) :** రౌండ్ వన్ నుండి ఎంపికై రౌండ్ 2 లో ప్రవేశించిన వారు తమ సూచనలు/పరిష్కారాలను నమోనా తరహాలో ప్రదర్శనకు అనుగుణంగా పంపించవలయును. రౌండ్ 2 లో ప్రతి అంశంపై గరిష్టంగా 10 (పది) ఎంట్రీలను ఎంపిక చేస్తారు. ఈ రౌండ్ 7వ సెప్టెంబర్, 2017 న ఢిల్లీలో నిర్వహించబడుతుంది.

**ఈ రౌండ్‌కి అర్హతలు మరియు అవసరమైన విషయాలు :**

ఎ. ప్రపోజల్ యొక్క వ్రాత ప్రతి.

బి. వారి వారి నమోనా తరహాను అవసరమైతే వీడియోలో ప్రదర్శించటానికి సిద్ధంగా ఉండాలి. (ఏ కేటగిరీకి అవసరమో త్వరలో తెలియచేయపడుతుంది.) పది నిమిషాల వ్యవధి కల వీడియోలను www.youtube.com లో అప్‌లోడ్ చేసి వారి అప్లికేషన్‌లో లింక్‌ను కూడా సూచించాలి.

పై ఎంట్రీలను / అభ్యర్థనలను ఒక అనుభవజ్ఞుల కమిటీ సమీక్షిస్తుంది.

**ఫైనల్స్ :** ఫైనల్స్‌కి ఎంపిక చేయబడిన అభ్యర్థులు అనుభవజ్ఞులతో కూడిన న్యాయ నిర్ణేతల కమిటీ/జూరీ ముందు వారి వారి నమోనా తరహాల వ్యూహాలను ప్రదర్శించవలసి ఉంటుంది. ఒక్కొక్క అంశంపై అన్ని రౌండ్‌లలో అభ్యర్థులు సాధించిన ప్రగతిని బట్టి ప్రతి కేటగిరిలో విజేతలను 8 సెప్టెంబర్, 2017 నాడు నిర్ణయిస్తారు. ఈ ఫైనల్ పోటీలు ఢిల్లీలో ఉంటాయి.

## గుర్తుంచుకోవలసిన తేదీలు :

| | | |
|---|---|---|
| రౌండ్–1 | రిజిస్ట్రేషన్లకై పోర్టల్ తెరిచే తేదీ | 2 ఆగస్టు, 2017 |
| | ఎంట్రీలు పంపటానికి చివరి తేదీ | 25, ఆగస్టు, 2017 |
| రౌండ్–2 | ప్రదర్శనలు | 7, సెప్టెంబరు, 2017 |
| ఫైనల్ | గ్రాండ్ ఫైనల్ | 8, సెప్టెంబర్, 2017 (సాయంత్రం) |

## అప్లికేషన్ ప్రక్రియ

- MyGovhttps://www.mygov.in పోర్టల్‌లో ఒక అకౌంట్‌ని తెరవండి.
- https://innovate.mygov.in వెబ్‌సైట్ తెరిచి "SWACCHATHON 1.0" ఐకాన్‌ని క్లిక్ చేసి పోటీ పేజీని చేరుకోండి.
- "SWACCHATHON 1.0" కాంటెస్ట్ పేజీలో పార్టిసిపేట్ సెక్షన్‌కి స్క్రోల్ అయిన తర్వాత "Login to participate" ని క్లిక్ చేయండి. లాగ్ఇన్ సమాచారం ఇచ్చిన తర్వాత మీరు తిరిగి https://innovate.mygov.in హోమ్ పేజికి చేరుకుంటారు.
- "SWACCHATHON 1.0" ఐకాన్‌ని మళ్ళీ క్లిక్ చేసి కాంటెస్ట్ వెబ్‌పేజీని చేరుకోండి.
- "SWACCHATHON 1.0" కాంటెస్ట్ పేజీలో వీరు ఎంచుకున్నకేటగిరీని క్లిక్‌చేసి అన్ని ఫీల్డ్స్‌నూ నింపండి. ఇలా చేసేటప్పుడు పదాల పరిమితిని దృష్టిలో పెట్టుకోండి.

- అన్ని ప్రశ్నలకూ నిర్దిష్టమైన, సూక్ష్మమైన సమాధానాలను ఇవ్వండి. సాధారణ జవాబులను నింపకండి.
- తర్వాత మార్చుకునే అవకాశం లేనందున అప్లికేషన్‌ని సబ్‌మిట్‌చేసే ముందే అన్ని ఫీల్డ్స్‌నూ సునిశితంగా పరీక్షించుకోండి.
- మీరు అప్లికేషన్‌ని విజయవంతంగా సబ్‌మిట్ చేసిన తర్వాత మీకు ఒక కన్ఫర్మేషన్ మెయిల్ అందుతుంది.
- ఇంకా మరింత సమాచారానికి మిమ్మల్ని ఈమెయిల్ ద్వారా సంప్రదిస్తారు.
- మొత్తం సమాచారాన్ని మీరు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన ఈమెయిల్‌కే అందిస్తారు. నిర్వాహకులకు ఈమెయిల్ డెలివరీ లోపాలతో ఎలాంటి సంబంధం ఉండదు.

**సూచన :నిర్వాహకులనుండి వచ్చే సమాచారాన్ని అందుకోవటానికి టీమ్‌లోని అందరు సభ్యులు విడివిడిగా ఒక MyGovaccount ని కలిగి ఉండాలి.**

**ఎంపిక విధివిధానాలు**

- మొత్తం మూల్యాంకన త్రాగునీరు మరియు పారిశుద్ధ్య మంత్రిత్వశాఖచే నిర్దేశించబడిన విధివిధానాల మేరకు జరుగుతుంది. మూల్యాంకన కమిటీలో వివిధ రంగాల నిష్ణాతులు, ప్రముఖులు, నిపుణులు ఉంటారు. పోటీదారుల ఎంట్రీల యొక్క వాస్తవికత, ఉపయుక్తత, తక్కువ ఖర్చు, సులభ నిర్వహణ, మన్నిక, కొలమానం, పరిసరాల పరిరక్షణ లాంటి విషయాలు ఆధారంగా మూల్యాంకన నిర్వహిస్తారు.

**జనరల్ గైడ్‌లైన్స్, టర్మ్స్ మరియు కండిషన్‌లు**

- ఈ పోటీ అన్ని దేశాల అభ్యర్థులకూ తెరిచి ఉంటుంది.
- నిష్ణాతులతో కూడిన మూల్యాంకన కమిటీ నిర్ణయం అంతిమం మరియు ఆమోద విధ్యం.
- త్రాగునీరు మరియు పారిశుధ్య మంత్రిత్వశాఖ రౌండ్-2 మరియు రౌండ్-3 చేరుకున్న గ్రూపు / సంస్థలకు చెందిన ఒక్క అభ్యర్థికి మాత్రమే ప్రయాణ మరియు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తుంది.

**పోటీదారులంతా ఈ క్రింది విషయాలకు నిబద్ధులై ఉండాలి**

- సూచించిన పరిష్కారం/నమూనా యొక్క స్వచ్ఛత, వాస్తవికత
- అట్టి పరిష్కారం ఎలాంటి వ్యాపార రహస్యానికి, పరిశోధనకి, సమాచారానికి నకలు కాదనీ, మున్ముందు ఎలాంటి కాపీరైట్, పేటెంట్ మరియు మేధా సంపత్తి ఉల్లంఘన, న్యాయపరమైన ఉల్లంఘనం కింద రాదనీ, ఎలాంటి మొహమాటాలు, ఫలితాలు ఆశించదనీ హామీ ఇయ్యాలి. మరియు వారి పరిష్కార ఎంట్రీ పోటీనుండి తప్పుకొనే పరిస్థితి రాదని హామీ ఇస్తూ అవసరమైన అనుమతులు కూడా అందిస్తాననీ హామీ ఇయ్యాలి.
- వారి పరిష్కారాలు ఎట్టి పరిస్థితులలోనూ దాపరికం కావనీ అంగీకరించాలి.

- అభ్యర్థులు అందించిన ఆచరణయోగ్యమైన, అనువైన పరిష్కారాలను, నమోన తరహాలను, సాంకేతికతనూ ఉపయోగించుకొనే హక్కు మంత్రిత్వ శాఖకు ఉంటుంది. తగురీతిలో అభ్యర్థులకు అవసరమైన చోటల్లా గుర్తింపును కల్పిస్తారు.
- ప్రతి అభ్యర్థి మంత్రిత్వ శాఖకు ఎలాంటి షరతులు లేని హామీని ఇయ్యాలి. మంత్రిత్వశాఖకు అభ్యర్థుల సమాచారాన్ని, వారి పరిష్కారాలను ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగించటానికి, ఎలాంటి రాయల్టీ కానీ, లైసెన్సుకానీ లేని విధంగా ముద్రించటానికి హక్కు ఉంటుంది. అభ్యర్థుల పరిష్కారాల మార్గాలు, నమోనాలు, సాంకేతిక విధానాలను మార్చుకుని ఉపయోగించుకోవటానికి, ప్రచారాంశంగా వాడుకోవటానికి మంత్రిత్వశాఖకు పూర్తి హక్కులు ఉంటాయి.
- ఈ పోటీ క్రమంలో మంత్రిత్వ శాఖ అభ్యర్థులకు ఎలాంటి లైసెన్సులను, వ్యాపార రహస్యాలను, సమాచార పరిశోధన, కాపీరైట్స్, పేటెంట్, ట్రేడ్ మార్క్, మేదా సంపత్తి హక్కులనూ అందించబోదు.
- పోటీదారులంతా త్రాగునీటి మరియు పారిశుధ్య మంత్రిత్వ శాఖను ఈ క్రింది కారణాల వల్ల ఉత్పన్నమయ్యే నష్టాలు, కష్టాలు, హక్కులు, చట్టపరమైన చర్యలు, ఉల్లంఘనలు లాంటి బాధ్యతలనుండి ముందుగానే విముక్తం చేసే విధంగా అంగీకరించాలి. ఎట్టి పరిస్థితుతుల్లోనూ మంత్రిత్వశాఖకు ఈ కింది విషయాలపై ఎలాంటి సంబంధం, చట్టపరమైన భాద్యతలు ఉండబోవని అంగీకరించాలి.
- ఏ కారణం చేతనైనా అభ్యర్థులను పోటీ నుండి తప్పించడం కానీ అనర్హులుగా ప్రకటించడం కానీ జరిగినప్పుడు
- విజేతల ప్రకటనలో ఆలస్యం కానీ అసలు ప్రకటించక పోయినా కానీ
- ప్రకటించిన ప్రైజ్‌ని వెనక్కి తీసుకోవడం మరియు ప్రత్యామ్నాయ విజేతకు అందించడం కానీ
- ఆలస్యంగా వచ్చిన, కనుమరుగయిన, చెడిపోయిన, తప్పుడు చిరునామాకి వెళ్ళిన, అసంపూర్ణమయిన, అనర్హమయిన, సాధారణమయిన ఎంట్రీలపై
- టెలిఫోన్, ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్ లేక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం, నెట్‌వర్క్, ఇంటర్‌నెట్ లేదా కంప్యూటర్‌ల తప్పుడు ఫలితాలు వైఫల్యాలు మరియు కష్టాలనుండి.
- కంప్యూటర్ ట్రాన్స్‌మిషన్‌లో జరిగే ఆలస్యం మరియు వైఫల్యం నుండి
- మంత్రిత్వ శాఖకు సంబంధంలేని/ఆధీనంలో లేని ఇతర కారణాలు, పరిస్థితుల వలన పోటీ ఆగిపోయినపుడు
- ఈ పోటీలో పాల్గొనే క్రమంలో జరిగే ఎలాంటి ప్రమాదాలు, దెబ్బలు, నష్టాలు, మరియు అన్ని వ్యక్తిగత, ఆరోగ్య సమస్యలనుండి
- త్రాగునీరు మరియు పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖకు ఈ పోటీని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, పొడిగించడానికి, మార్చటానికి, పూర్తిగా రద్దు చేయటానికి పూర్తి హక్కులు ఉంటాయి. మరియు ఏ అభ్యర్థినైనా

కాకణాలు తెలపకుండానే ఎప్పుడైనా అనర్హుడిగా ప్రకటించే పూర్తి హక్కు మంత్రిత్వ శాఖకు ఉంటుంది.

## ఉత్తర ప్రత్యుత్తరాలు

పోటీదారులు అప్లికేషన్‌లో ఇచ్చిన ఈమెయిల్‌కు మాత్రమే పూర్తి సమాచారం అందించబడుతుంది. నిర్వాహకులకు ఈమెయిల్ డెలివరీ లోపాలతో సంబంధం ఉండదు.

- మరింత సమాచారానికి swacchathon1[dot]mdws[at]gov[dot]in కి మెయిల్ చేయండి.

## డిస్‌క్లేమర్ (షరతులు లేని నిబంధన)

త్రాగునీరు మరియు పారిశుధ్య మంత్రిత్వశాఖకు ఈ పోటీని పోటీప్రక్రియను, పోటీ విధివిధానాలను, ప్రైజ్‌లను, ఫండింగ్‌ను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే మార్చటానికి, వాయిదా వేయటానికి, పూర్తిగా రద్దు చేయటానికి పూర్తి హక్కు ఉంటుంది. తద్వారా ఉత్పన్నమయ్యే ఎలాంటి న్యాయపరమైన సమస్యలపై మంత్రిత్వశాఖ కానీ ఇతర సంబంధిత నిర్వాహకులు కానీ బాధ్యత వహించబోరు.

## అప్లికేషన్ ఫామ్

@gov.in లేదా @nic.in అకౌంట్‌లు కలిగిన యూజర్లు వారి ఈమెయిల్‌లు / పాస్‌వర్డ్‌ల ద్వారా నేరుగా లాగ్ కావచ్చు.

పాస్‌వర్డ్‌తో లాగ్ ఆన్ అవండి.

ఓటిపి తో లాగ్ అవండి.

ఓటిపిని జనరేట్ చేయండి.

## మరుగుదొడ్ల వాడుకపై నియంత్రణ

స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ) యొక్క ప్రధాన లక్ష్యాలలో మరుగుదొడ్డి వాడకమనేది చాలా ముఖ్యమైనది. ప్రస్తుతం మరుగుదొడ్ల వాడుకకు సంబంధించిన వివరాలు ఇంటింటి సర్వే ద్వారా లెక్కించడం జరుగుతుంది. ఇక్కడ ఏది ఏమైనప్పటికీ ప్రత్యక్షంగా మరుగుదొడ్డి వాడుకకు సంబంధించి వివరాలు ఖచ్చితంగా లెక్కించడానికి సరైన సాంకేతిక పరిష్కారాలు అందుబాటులో లేవు. మరుగుదొడ్డి వాడుకకు సంబంధించిన వివరాలను సులభంగా లెక్కించగల్గే సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్టయితే ఎస్.బి.ఎమ్. కార్యక్రమాన్ని సత్వరమే ముందుకు తీసుకువెళ్లి మరియు బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకొని ఈ మరుగుదొడ్ల వాడుకను మరింత ప్రోత్సహించవచ్చు.

అందుకే స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ), గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడుకను ఖచ్చితంగా / ప్రభావవంతంగా లెక్కగట్టగలిగి మరియు ఆచరణ యోగ్యమైన సాంకేతిక పరిష్కారాలు కనుగొనుటకై తగిన ఎంట్రీలను ఆహ్వానిస్తున్నారు.

**ఈ పరిష్కారాలు ఇలా ఉండాలి**

- సరళమైనవి
- కొలవగలిగినవి
- సామాజికంగా / సాంఘికంగా అంగీకరించబడినవి
- సులభంగా వాడగల్గినవి
- ఖచ్చితమైనవి

ఈ మరుగుదొడ్ల వాడకాన్ని నియంత్రించే పరిష్కారాలు సాంకేతికమైనవి కావచ్చు లేదా చిట్కాలు కావచ్చు లేదా పై రెండు కలగలిపైనా ఉండచ్చు.

**ప్రవర్తన మార్పు**

స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమ సాధనలో ప్రవర్తన మార్పు అనేది ప్రాథమికమైనది. మనదేశంలో పారిశుద్ధ్యంపై ప్రజల ప్రవర్తనలో ఆలోచన రేకెత్తించే వివిధ రకాల పరస్పర ముఖాముఖి సంభాషణలు, కమ్యూనిటీ విధానాలు వాడుకలో ఉన్నాయి. కాని ప్రవర్తనలో మార్పుగాని లేదా పాత అలవాట్లను పూర్తిగా మాన్పటం అనేవి చాలా సమయాన్ని వెచ్చించేవి. ఇంకాను కొందరు ప్రజలు ఇంట్లోనే మరుగుదొడ్డి సౌకర్యం ఉన్నప్పటికిని బహిరంగంగా మలాన్ని విసర్జిస్తూనే ఉన్నారు.

అందుకే స్వచ్ఛభారత్ మిషన్ బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన నిర్మూలన మరియు వాడుక (కొలవదగిన)కు ప్రజలలో ప్రేరణ కల్గించి, ఆలోచన రేకెత్తించే వినూత్న పరిష్కారాల సాధనకై తగిన ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది.

**ఈ పరిష్కారాలు ఎలా ఉండాలి అంటే**

- కొలవదగినవై
- బలవంతమైనవి కాకుండా
- సామాజికంగా అంగీకారయోగ్యమైనవి
- ప్రవర్తనలో తక్షణమే లేదా వెంటనే మార్పు తెచ్చేవి.

ఈ పరిష్కార మార్గాలు సాంకేతికరూపంలోగాని, ప్రదర్శించదగినవై, చిట్కాలు, బొమ్మలు గాని కావచ్చు లేదా పై వాటన్నింటిని కలగలిసి ఉండవచ్చు.

**మరుగుదొడ్ల సాంకేతికత**

స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం దేశమంతటా సరళమైన, స్థిరమైన మరియు పర్యావరణానుకూలమైన మరుగుదొడ్ల నిర్మాణ సాంకేతికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నది. ఏది ఏమైనప్పటికి దేశంలోని వివిధ ప్రాంతాలలో ధృడమైన, వేగమైన మరియు ఆకర్షణీయ ధరలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అందుబాటులో

ఉన్నప్పటికీ అనుకున్న రీతిలో విజయవంతం కాలేకపోయింది. ప్రత్యేకంగా వరద బాధిత ప్రాంతాలలో, గుట్టలు, బండలతో కూడిన ప్రాంతాలు, కనీసం రోడ్డుసౌకర్యంలేని సుదూర ప్రాంతాలలో నివాసముండే ప్రజల విషయంలో ఇది మరి నిజం.

ఈ క్రింది విషయాలలో వినూత్న మరుగుదొడ్ల సాంకేతికత పరిష్కారాల కొరకై తగిన అర్హతగల సభ్యుల / ఎంట్రీల నుండి దరఖాస్తులు ఆహ్వానించనైనది.

- మారుమూల మరియు పరిమిత రవాణా ప్రాంతాలు
- గుట్టలు, బండలతో కూడిన ప్రాంతాలు
- వరద భాదిత ప్రాంతాలు

ప్రస్తుతం మంత్రిత్వ శాఖ ఉపయోగిస్తున్న రెండు గుంతల పద్దతికి ఇంకామెరుగుదలకై సూచనలకు కూడా స్వాగతం.

అన్ని సలహాలు, సాంకేతిక సూచనలు కూడా అందుబాటు ధరలు, స్థిరమైన, నమ్మదగిన, చాలాకాలం మన్నికగా ఉండే, వాడే వారికి ఉపయుక్తమైన, వాతావరణ ప్రతికూలతలను తట్టుకునే, పర్యావరణ అనుకూలమైన మరియు స్థానిక వనరులు మరియు సాంకేతికతతో అనుకూలమైనవిగా ఉండవలయును.

ప్రాంరభ తేది : 2 ఆగస్టు, 2017

ముగింపు తేది : 25 ఆగస్టు, 2017

**పాఠశాల మరుగుదొడ్ల వాడకం మరియు నిర్వహణ**

స్వచ్ఛవిద్యాలయ పథకం/కార్యక్రమం క్రింద అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. కానీ సరిఅయిన మానవ మరియు ఆర్థిక వనరుల లేమితో ఈ పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ ఒక సమస్యగా తయారయింది. ఇంకా చాలా చోట్ల నీటి కొరతతో సమస్య మరింత తీవ్రంగా మారింది.

అందువలన ఈ క్రింది విషయాలపైన స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్) పరిష్కారాలను ఆహ్వానిస్తున్నది.

- పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణలో అవసరమయిన కాలాన్ని సాధ్యమయినంత వరకు కుదించడం.
- పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ ఖర్చుని గణనీయంగా తగ్గించడం. అన్ని పరిష్కారాలు/సూచనలు కూడా గ్రామీణ ప్రాంతాల పాఠశాలల పరిమిత ఆర్థిక వనులను దృష్టిలో ఉంచుకొని పొదుపైనవిగా ఉండాలి. ఇంకా పరిష్కారాన్ని కొలవ కలిగినవిగాను, సాంఘికంగా గుర్తింపు కలిగియున్నవిగాను, సమాన అవకాశాలు కలిగియున్నవి గాను, ఆచరణాత్మకంగాను ఉండి యుండాలి. పరిష్కారాలన్నీ కూడా ఇంకనూ వివిధ పరిమాణాల్లో ఉన్న మరుగుదొడ్లను దృష్టిలో ఉంచుకొని పంపించాలి.

పోటీ మొదలయే తేదీ : 2 ఆగస్టు, 2017

చివరి తేది : 25 ఆగస్టు, 2017

**బుతుక్రమ వ్యర్థాల సురక్షిత పారవేతకై సాంకేతిక పరిష్కారాలు :**

మహిళలు మరియు కౌమార దశ ఆడపిల్లల విద్యాస్థాయిలు, అవగాహన స్థాయిలు పెరిగిన కారణంగా వీరంతా బుతుక్రమ సమయాలలో సురక్షిత పారిశుద్ధ్యాన్ని పాటిస్తున్నారు. అయితే ఈ క్రమంలో వారు వాడే నాప్‌కిన్స్ తదితర సామగ్రి పారవేతలో సరిఅయిన నిర్వహణ సామర్థ్యాలు లోపించి ఉన్నాయి. మామూలుగా వీటన్నింటినీ పొలాలలోనూ, ఖాళీ జాగలలోనో, నీటి కాలువలలోనో, టాయిలెట్‌లలోనో మిగతా చెత్తతో కలిపి పారవేస్తున్నారు.

త్రాగునీరు మరియు పారిశుధ్య మంత్రిత్వ శాఖ బుతుక్రమ వ్యర్థాల సురక్షిత పారవేత మరియు సత్వర కుళ్ళివేతకై పరిష్కారాల కోసం ఎదురు చూస్తున్నది.

- వాతావరణ సమతుల్యాన్ని కాపాడేలా ఉండి ఎలాంటి వాయు కాలుష్యం, నీటి కాలుష్యం మరియు భూమి కాలుష్యం కలుగచేయని పరిష్కార మార్గాలు
- తక్కువ ఖర్చుతో ఎక్కువ పని జరిగేలా
- స్కూల్లు, కాలేజీలు, సంస్థలలో అంచనా వేయగల పరిష్కార మార్గాలు

ప్రారంభ తేదీ – 2 ఆగస్టు, 2017

చివరి తేది – 25 ఆగస్టు, 2017

**మల పదార్థాల సత్వర కుళ్ళివేత :**

భారతదేశంలోని చాలా గ్రామీణ ప్రాంతాలలో సరిఅయిన మురుగునీటి వ్యవస్థ లేదు. ఎవరి ఇంటిలో వారే మురుగునీటి గుంతను ఏర్పాటు చేసుకొని ఎక్కువయిన నీటిని వ్యర్థాలనూ వీధిలోకి వదిలివేస్తారు. ఈ నేపథ్యంలో మలపదార్థాల సత్వర కుళ్ళివేతకు, మరుగుదొడ్డి గుంతలు తొందరగా ఖాళీ అవటానికి సరిఅయిన మార్గాలు ఉంటే మరుగుదొడ్డి వాడకం మెరుగవుతుంది. ఇందుకై స్వచ్ఛభారత మిషన్ మల పదార్థాల సత్వర కుళ్ళివేతకై అనువయిన, తక్కువ సమయం, తక్కువ ఖర్చు, ఆచరణాత్మక, వాతావరణ కాలుష్యం లేకుండా ఉన్న పరిష్కారాలను ఆహ్వానిస్తున్నది.

పోటీ మొదలు తేది : 2 ఆగస్టు, 2017

చివరి తేది : 25 ఆగస్టు, 2017